## గుండెపోటుతో వృద్ధురాలి మృతి

### వైద్యులే కారణమంటూ దవాఖాన ఎదుట బంధువుల ఆందోళన

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 19 : శ్రీరాంపూర్ అరునక్కనగర్‌కు చెందిన వృద్ధురాలు నర్సింహరత్నం శనివారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం రాత్రి వృద్ధురాలికి చాతిలో నొప్పిరావడంతో జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తాలో గల జై సాయి ప్రైవేటు దవాఖానకు తీసుకువచ్చారు. ఆ సమయంలో వైద్యుడు అందుబాటులో లేకపోవడంతో సిబ్బంది ఈసీజీ, ఇతర పరీక్షలు చేశారు. అనంతరం రిపోర్టులను సిబ్బంది వాట్సాప్ ద్వారా వైద్యుడికి పంపించారు. అనంతరం ఓ ఇంజక్షన్ ఇచ్చి బీపీ తగ్గింది, ఆరోగ్యం నిలకడగా ఉందని సిబ్బంది చెప్పడంతో కుటుంబ సభ్యులు వృద్ధురాలిని ఇంటికి తీసుకెళ్లారు. శనివారం ఉదయం మళ్లీ నొప్పి రావడంతో దవాఖానకు వెళ్లారు. పరీక్షలు చేసి, మందులు ఇవ్వడంతో తిరిగి ఇంటికి వెళ్లారు. ఇంటికి చేరుకున్న అరగంటలో చాతిలో నొప్పి రావడంతో దవాఖానకు తీసుకురాగా, సిబ్బంది అడ్మిట్ చేసుకోలేదు. ఇక్కడ వైద్య పరికరాలు లేవని, వేరే దవాఖానకు తీసుకెళ్లాలని చెప్పారు. ఆ తర్వాత వృద్ధురాలు చనిపోయిందని చెప్పారు. కాగా, వృద్ధురాలి మృతికి దవాఖాన సిబ్బంది, వైద్యుల నిర్లక్ష్యమే కారణమని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఆరోగ్య పరిస్థితి గురించి ముందే చెప్పి ఉంటే కరీంనగర్, హైదరాబాద్ తీసుకెళ్లేవారిమని దవాఖాన ఎదుట ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ సనత్‌కుమార్ సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. తమవద్ద వద్ధురాలు చనిపోలేదన్నట్లు, సరైన వైద్యమే అందించినట్లు వైద్యులు తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులు మృతదేహాన్ని అక్కడి నుంచి తీసుకొని వెళ్లిపోయారు.

## జిల్లాస్థాయి క్రికెట్ పోటీల్లో ప్రతిభ

దండేపల్లి(జన్నారం), అక్టోబర్ 19 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-17 విభాగంలో మంచిర్యాల జిల్లాస్థాయి పోటీల్లో జన్నారం మండల కేంద్రానికి చెందిన స్లేట్ ఎక్స్‌లెన్స్ స్కూల్ విద్యార్థి ఏనుగు సుప్రిత్‌రెడ్డి సత్తా చాటాడు. జిల్లా కేంద్రంలోని బాయ్స్ హైస్కూల్‌లో 18న నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ చూపి, ఉమ్మడి జిల్లా జోనల్‌స్థాయికి ఎంపికయ్యాడు. విద్యార్థిని పాఠశాల చైర్మన్, డైరెక్టర్ డైరెక్టర్ రజితారెడ్డి, ప్రిన్సిపాల్ శ్యాంలాల్, వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు.

**రాష్ట్రస్థాయి కళోత్సవ్ పోటీలకు ఎంపిక**

రాష్ట్రస్థాయి కళోత్సవ పోటీలకు స్లేట్ హై స్కూల్ విద్యార్థి గాజుల సహస్ర గౌడ్ ఎంపికైంది. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సైన్స్ సెంటర్‌లో 16న నిర్వహించిన జిల్లాస్థాయి కళోత్సవ్‌లో సహస్రగౌడ్ ప్రతిభ చూపింది. నవంబర్ 1న జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నది.

**లక్షెట్టిపేట విద్యార్థినుల ప్రతిభ**

లక్షెట్టిపేట, అక్టోబర్ 19 : జిల్లాస్థాయి కళోత్సవ్‌లో లక్షెట్టిపేట సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యార్థినులు ప్రతిభ చూపారు. వయోలిన్ క్లాసికల్ సోలో విభాగంలో నిప్సి, గాత్ర సంఘీతం సోలో విభాగంలో ఉషారాణి ద్వితీయ స్థానంలో నిలిచారు. వీరిని ప్రిన్సిపాల్ రమాకళ్యాణి, వైస్ ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్‌రావు, జేవీపీ శ్రీలత, సంఘీతం టీచర్ ఇందారపు శివప్రియ, సిబ్బంది మంజులరాణి, రజిత, సాధిక, స్పందన అభినందించారు.

## పునర్వినియోగంపై అవగాహన కలిగించాలి

కాగజ్‌నగర్, అక్టోబర్ 19 : విద్యార్థి దశ నుంచి విద్యార్థుల్లో పునర్వినియోగంపై అవగాహన కల్పించేందుకు జాతీయ హరిత దళం ప్రదర్శనలను ఏర్పాటు చేస్తున్నదని సంబంధిత కోఆర్డినేటర్ బాసిక విద్యాసాగర్ పేర్కొన్నారు. కాగజ్‌నగర్ పట్టణంలోని సర్‌సిల్క్ ప్రాథమిక పాఠశాలలో శనివారం వ్యర్థఆలు, అర్థం అనే అంశంపై ప్రదర్శన ముగింపు కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు చాలా అర్థవంతమైన ప్రాజెక్టులను రూపొందించారని, వారికి సహకరించిన గైడ్ టీచర్స్‌ను అభినందించారు. జిల్లా ఇన్‌చార్జి విద్యాధికారి ఉదయ్ బాబు మాట్లాడుతూ.. విద్యార్థులు వ్యర్థం, అర్థం వచ్చే పనులు చేయించడం వల్ల కాలుష్యాన్ని నివారించవచ్చని తెలిపారు. ప్రథమ బహుమతిగా రూ.3వేలు, ద్వితీయ బహుమతిగా రూ.2వేలు, తృతీయ బహుమతిగా రూ.వెయ్యి, సర్టిఫికెట్లు అందజేశారు. అధిక గణాంక అధికారి జాడి దేవాజి, ఎంఈవో ప్రభాకర్, జాతీయ హరిత దళం జిల్లా కోఆర్డినేటర్ మధూకర్, పాఠశాల జాతీయ హరిత దళం ఇన్‌చార్జీలు పాల్గొన్నారు.

# ఎల్ ఆర్ఎస్ సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలి

కాగజ్‌నగర్, అక్టోబర్ 19 : ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. కాగజ్‌నగర్ మండలంలోని ఎన్జీవోస్ కాలనీ గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న సర్వే ప్రక్రియను శనివారం సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లాతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్ఆర్ఎస్-2020 పథకంలో అనుమతి లేని లే-అవుట్ల క్రమబద్ధీకరణకు అందిన దరఖాస్తులను రికార్డులు సరిచూసి సదరు ప్లాట్ల భౌగోళిక స్థితిని పరిశీలించి, ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు. నిషేధిత, ప్రభుత్వ భూములు, చెరువు శిఖం, వాగుల సంబంధిత భూముల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లినప్పుడు దరఖాస్తుదారుడికి సమాచారం అందించి, సంబంధిత డాక్యుమెంట్లను పరిశీలించాలని సూచించారు. సర్వే ప్రక్రియను నిర్ణీత గడువు లోగా పూర్తి చేసి తదుపరి కార్యాచరణకు రికార్డు సిద్ధం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి, తహసీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, టీం సభ్యులు,

సర్వే వివరాలు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారీ

పంచాయతీ కార్యదర్శి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, ఇరిగేషన్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**డబుల్ బెడ్రూం ఇండ్ల పరిశీలన..**

కాగజ్‌నగర్ మండలంలోని చారిగాం రోడ్డులోని డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని, నిర్మాణ దశలో ఉన్న భవనాన్ని సబ్ కలెక్టర్‌తో కలిసి అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, మున్సిపల్ ఇంజినీర్ రమాదేవి, ఇరిగేషన్ డీఈ, ఈఈలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముదురుతున్న వివాదం

కాగజ్‌నగర్, అక్టోబర్ 19 : కాగజ్‌నగర్ పట్టణంలోని జేకే పేపర్ మిల్లు యాజమాన్యం-లారీ ఓనర్స్, డ్రైవర్ అసోసియేషన్ మధ్య కొనసాగుతున్న వివాదం రోజురోజుకూ ముదురుతున్నది. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని సెప్టెంబర్ 26 నుంచి నిరసన దీక్షలు చేపట్టిన లారీ అసోసియేషన్ ప్రతినిధులు హైకోర్టును ఆశ్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. డివిజన్, జిల్లాస్థాయి అధికారుల సమక్షంలో పలుమార్లు జరిగిన చర్చలు విఫలమవడంతో యజమాన్యం హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. హైకోర్టు ఉత్తర్వుల ఆధారంగా మిల్లులో నిలిచి ఉన్న సుమారు 40 లారీలను రెండు రోజుల క్రితం గమ్యస్థానాలకు పంపించారు. సెప్టెంబర్ 26న లారీ అసోసియేషన్‌కు చెందిన దాదాపుగా 33

పట్టణంలోని పేపర్ మిల్లు

లారీలను తమ డిమాండ్లు పరిష్కరించాలని నిలిపివేసిన విషయం తెలిసిందే. దాదాపుగా 22 రోజులు లోడ్ లారీలు నిలిపుకొని నిరసనలు చేశారు. లారీ అసోసియేషన్ డిమాండ్లు పరిష్కరించకుండానే సమస్య కోర్టు వరకు వెళ్లింది. దీంతో జఠిలంగా మారిన కారణంగా లోడ్ చేసి, అసోసియేషన్ సమీపంలో నిలుపుకున్న లారీలు శుక్రవారం సాయంత్రం తిరిగి మిల్లులో అన్‌లోడ్ చేశారు. జేకే యాజమాన్యం కోర్టును ఆశ్రయించడంతో లారీ అసోసియేషన్ ప్రతినిధులు సైతం కోర్టును ఆశ్రయించి, న్యాయం పొందేలా ముందుకు సాగుతున్నట్లు తెలుస్తున్నది.

## మందమర్రి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

మందమర్రి, అక్టోబర్ 19 : మందమర్రి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో రూ.280.40 లక్షల సీఎస్ఆర్ నిధులతో శనివారం మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలుతో కలసి శంఖుస్థాపనలు చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు మార్కెట్ ఏరియా, 15వ వార్డు దీపక్‌నగర్, 18వ వార్డు గాంధీనగర్, 19వ వార్డు విద్యానగర్, 23వ వార్డు మేదరి బస్తి, 24వ వార్డు ఊరు మందమర్రి ఏరియాలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, భాగ్యనగర్ కాలనీలో సీవరేజ్ లైన్ నిర్మాణాలకు భూమి పూజ చేశారు. మున్సిపల్ కమిషనర్ నిలిగొండ వెంకటేశ్వర్లు, డీఈ సుమతి, ఏఈ అచ్యుత్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్యాంసుందర్, సిబ్బంది కృష్ణప్రసాద్, లక్ష్మీరాజం, రాజేందర్, రాణి, బంగారి శ్రీనివాస్, వసంత్, రాజ్‌కుమార్, దుర్గం శ్రీనివాస్, రాజన్న, భిక్షపతి, అంజలి, దుర్గాప్రసాద్, కాంగ్రెస్ నాయకులు సోతుకు సుదర్శన్, బండి సదానందం, గుడ్ల రమేశ్, పుల్లూరి లక్ష్మణ్, రాచర్ల గణేశ్, పాణి తదితరులు పాల్గొన్నారు.

**ఎంపీ పరామర్శ..**

జైపూర్, అక్టోబర్ 19 : జైపూర్ మండలంలోని నర్సింగాపూర్‌కు చెందిన సోషల్‌మీడియా నాయకుడు, కాంగ్రెస్ కార్యకర్త కాసిపేట సతీశ్ అనారోగ్యంతో బాధపడుతుండగా, ఎంపీ వంశీ పరామార్శించారు. బాధితుడి రిపోర్టులను పరిశీలించి, హైదరాబాద్ నిమ్స్ వైద్యులతో మాట్లాడారు. అక్కడ వైద్యం చేయించుకోవాలని, కుటుంబానికి భరోసా కల్పించారు. పార్టీ మండలాధ్యక్షుడు ఫయాజ్, స్థానిక నాయకులు పండుగ రాజన్న తదితరులున్నారు.

**ఎమ్మెల్యే పరామర్శ..**

మందమర్రి రూరల్, అక్టోబర్ 19 : మండలంలోని సారంగపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కమల మనోహర్‌ను శనివారం ఎమ్మెల్యే పరామర్శించారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే, ఆయన నివాసానికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు.

## టీబీజీకేఎస్‌లో చేరిక

మందమర్రి, అక్టోబర్ 19 : మందమర్రి పట్టణానికి చెందిన ఐఎన్టీయూసీ నాయకుడు ఇప్ప సమ్మయ్య శనివారం టీబీజీకేఎస్‌లో చేరారు. స్థానిక పాతబస్టాండ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, కేంద్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఓ రాజశేఖర్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జే రవీందర్ కండువా కప్పి, సమ్మయ్యను యూనియన్‌లోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్, టీబీజీకేఎస్

సమ్మయ్యకు కండువా కప్పి ఆహ్వానిస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

నాయకులు బోరిగం వెంకటేశ్, మేడిపల్లి మల్లేశ్, మహబూబ్, బెల్లం అశోక్, తిరుపతి, సీపెల్లి సాగర్, భూపెల్లి కనకయ్య, దాసరి రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో లా అండ్ ఆర్డర్ దెబ్బతిన్నది

- డీజీపీకి వినతి పత్రం అందజేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్

మంచిర్యాలటౌన్, అక్టోబర్ 19 : మంచిర్యాలలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతిన్నదని, వెంటనే తగు చర్యలు తీసుకోవాలని డీజీపీని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి కోరారు. హైదరాబాద్‌లో శనివారం డీజీపీని కలిసి, వినతిపత్రం అందించారు. ప్రతిపక్ష నాయకులపై అధికారపార్టీ నాయకులు కక్షపూరితంగా అక్రమంగా కేసులు పెట్టి, రిమాండ్‌కు తరలిస్తున్నారని పేర్కొన్నారు. అధికారపార్టీ అండదండలతో గ్యాంగులుగా ఏర్పడి, వివిధ ప్రాంతాల్లో అలజడి సృష్టిస్తున్నారని తెలిపారు. ఇటీవల జరిగిన దాడుల ఘటనల వల్ల లా అండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతిన్నదని, ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్ టౌన్, అక్టోబర్ 19 : జిల్లాలో 22వ తేదీ నుంచి నిర్వహించనున్న సదరం శిబిరాలను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ డీఆర్డీవో దత్తారాం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో సదరం శిబిరం ఉంటుందని పేర్కొన్నారు. అభ్యర్థులు తమ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య సేవా కేంద్రంలో పరీక్ష చేయించుకొని స్లాట్ బుక్ చేసుకున్న తర్వాత ఆరోగ్య పరీక్షా పత్రాలతో శిబిరానికి హాజరుకావాలని సూచించారు. ఈ నెల 22వ తేదీన మానసిక వైకల్యం, 24న కంటిచూపు, 25న మూగ/చెవిటి, 29న ఎముకల సంబంధిత పరీక్షలు ఉంటాయని పేర్కొన్నారు.

## వర్షం కురిసే.. రైతు మురిసే

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, అక్టోబర్ 19 : ఆసిఫాబాద్ మండలంలో శనివారం రాత్రి ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. జిల్లాలో కొద్ది రోజుల నుంచి వర్షాలు కురవక పత్తి ఎండిపోతున్నదని రైతులు దిగాలుగా ఉన్నారు. ఈ క్రమంలో శనివారం కురిసిన వర్షంతో మురిసిపోతున్నారు. పంటకు జీవం పోసినట్లైందని సంతోషం వ్యక్తం చేశారు. పలు గ్రామాల్లో కరెంటు కోతలు తప్పలేదు.

**హాజీపూర్ మండలంలో..**

హాజీపూర్, అక్టోబర్ 19 : మండలంలో శనివారం సాయంత్రం ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయి చీకట్లు అలుముకున్నాయి. పెద్దపేటలో బొప్ప ఎల్లయ్య ఇంటి సమీపంలోని తాటి చెట్టుపై పిడుగుపడి, మంటలు చెలరేగాయి.

## కెరమెరిలో 24న భీం వర్ధంతి

కెరమెరి, అక్టోబర్ 19 : కెరమెరి మండల కేంద్రంలోని ఆదివాసీ భవన్‌లో ఈ నెల 24న కుమ్రం భీం 84వ వర్ధంతి కార్యక్రమం నిర్వహిస్తున్నామని రాజ్‌గోండ్ సేవాసమితి మండలాధ్యక్షుడు మడావి రఘునాథ్ తెలిపారు. ఆదివాసీ భవన్‌లో శనివారం నాయకులతో కలిసి మాట్లాడారు. ప్రతి గ్రామం నుంచి పటేల్, దేవారీ, కుల సంఘాల నాయకులు హాజరై, సంప్రదాయ బద్ధంగా భీం వర్ధంతిని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు సిడాం జగన్నాథ్‌రావ్, కుమ్రం భీం ఉత్సవ కమిటీ చైర్మన్ పెందోర్ రాజేశ్వర్, కుమ్రం సూరు ఉత్సవ కమిటీ కన్వీనర్ అత్రం మారుతి, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవ విజయ్ కుమార్, నాయకులు కనక ప్రభాకర్, కుమ్రం భీంరావ్ పాల్గొన్నారు.

**పోస్టర్ల ఆవిష్కరణ**

రెబ్బెన, అక్టోబర్ 19 : రౌటసంకపల్లిలో 22వ తేదీన నిర్వహించే కుమ్రం భీం, ఎడ్ల కొండు ఆదివాసీ ఉత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను రెబ్బెన మండల కేంద్రంలోని అతిథిగృహం వద్ద అవిష్కరించినట్లు తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు, కొలవార్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బుర్స పోచయ్య తెలిపారు. ఇట్యాల కిష్టయ్య, కొడిపె వెంకటేశ్, నాయిని సంతోశ్, మైలారం శ్రీనివాస్, బుర్స పోచమల్లు, టేకం భీమయ్య, శ్యాంరావు, విలాస్, చిన్నయ్య, మహేందర్, శంకర్, భీంరావ్, అనందరావు, రవి, శ్రీకాంత్, రాములు, పూదరి శంకర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## లాటరీ నిర్వాహకులపై కేసు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, అక్టోబర్ 19 : అనుమతి లేకుండా లాటరీ నిర్వహిస్తున్న మండలంలోని జెండాగూడకు చెందిన దుర్గం బాబురావ్, నాందేవ్, శ్రీనివాస్, కోటేశ్వర్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ సతీశ్ తెలిపారు. జెండాగూడ యూత్ బులాయి పేరుతో లాటరీ టికెట్లు ముద్రించి, ఒక్కో చిట్టికి రూ.100 చొప్పున వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. శనివారం ఆదిలాబాద్ ఎక్స్ రోడ్డు వద్ద టికెట్లు అమ్ముతుండగా, పట్టుకొని కేసు నమోదు చేసినట్లు వివరించారు.

## దరఖాస్తుల ఆహ్వానం

శ్రీరాంపూర్, అక్టోబర్ 19 : శ్రీరాంపూర్ ప్రభుత్వ ఐటీఐలో ప్రవేశానికి అర్హులైన విద్యార్థులు 30వ తేదీలోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సుజాత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మిగిలిన సీట్ల భర్తీకి 7వ విడుత నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు https//iti.telangana govi.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## పాఠశాలకు విరాళాలు

రెబ్బెన, అక్టోబర్ 19 : రెబ్బెన మండలం తక్కలపల్లి ఉన్నత పాఠశాలకు కనీస వసతులు, అవసరమైన మెటీరియల్ కోసం పలువురు విరాళాలు అందించినట్లు హెచ్ఎం మహేశ్వర్‌రావు తెలిపారు. అమెరికాలో ఉండే కోళి భార్గవరావు రూ.లక్ష, శ్వేత హర్షవర్ధన్ దేశ్‌పాండే నాగరాజు రూ.50 వేలు, డాక్టర్ సాయి చంద్ర వాటర్ ప్యూరిఫయర్, సింగరేణి ఉద్యోగి కస్తూరి నాగరాజు 10 డ్యూయల్ డెస్క్ బెంచీలు ఇంచేందుకు ముందుకు రావడం చాలా సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు.

## జిల్లాస్థాయి సైన్స్ సెమినార్ పోటీలు

నస్పూర్, అక్టోబర్ 19 : మంచిర్యాలలోని జడ్పీ బాలుర పాఠశాలలో శనివారం జిల్లా సైన్స్ అధికారి మధుబాబు ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సైన్స్ సెమినార్ పోటీలు నిర్వహించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పొటెన్షియల్స్ అండ్ కన్సన్స్ అనే అంశంపై విద్యార్థులు సెమినార్ అంశాన్ని ప్రదర్శించారు. చార్టులలు, పీపీటీలను ఉపయోగించి, ప్రదర్శనలు చేవబూరు. ఇందులో ఆంటోని (ప్రథమ), అదీబషెహర్(ద్వితీయ), భవిష్య(తృతీయ) గెలుపొందారు. ఆంటోని రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటాడని జిల్లా సైన్స్ అధికారి తెలిపారు. ప్రధానోపాధ్యాయులు పద్మజ, రాజగోపాల్, ఉపాధ్యాయులు సుధా, మూర్తి, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కు మల్లేశ్ పేరుపెట్టాలి

బెల్లంపల్లి, అక్టోబర్ 19 : నూతనంగా నిర్మించిన బెల్లంపల్లి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనానికి మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేశ్ పేరు పెట్టాలని ఏఐవైఎఫ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కొంకుల రాజేశ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎన్టీపీసీ టౌన్‌షిప్ జ్యోతిభవన్‌లో శనివారం ఎస్సీ జాతీయ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

## 22న వాక్ ఇన్ ఇంటర్వ్యూ

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 19 : జాతీయ ఆరోగ్య మిషన్ కింద, ఆయూష్ విభాగంలో ఖాళీగా ఉన్న 9 కాంపౌండర్, ఫార్మాసిస్ట్ పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేసేందుకు 22న వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి హరీశ్ చంద్రా రెడ్డి శనివారం ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు నిజ ధ్రువీకరణ పత్రాలతో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించనున్న ఇంటర్వ్యూకు హాజరవ్వాలని సూచించారు.

## తప్పిపోయిన వృద్ధుడి అప్పగింత

కాగజ్‌నగర్, అక్టోబర్ 19 : పట్టణంలోని సంఘం బస్తీకి చెందిన తగరం దుర్గయ్య రెండు రోజుల క్రితం తప్పిపోయాడు. శ్రీరామ్ నగర్ కాలనీ సమీపంలోని సతీశ్ కిరాణా షాపు వద్ద తిరుగుతుండడంతో గమనించిన స్థానికులు వన మాల రాములు సమాచారం మేరకు కాగజ్‌నగర్ టౌన్ సీఐ తుత్తూరు శంకరయ్య, ఎస్ఐ ధీకొండ రమేశ్, బ్లూ కోల్ట్ కానిస్టేబుల్ వెంకటేశ్ వృద్ధుడి వివరాలు సేకరించారు. శనివారం ఇంటికి తరలించి కొడుకు తగరం చందుకు అప్పగించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★Req. Cashier, Female Waiter, South Indian Lunch & Tandoori Master, Housekeeping for Restaurant @ AS Rao Nagar. 9393123493, 7995900498.
NT-334839-All

WANTED PLOTS

★హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Broakers. 9553973999 / 6303049720.
NT-336725-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

## అధికారిపై చర్యలు తీసుకోవాలి

దహెగాం, అక్టోబర్ 19 : సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభానికి ప్రొటోకాల్ పాటించని సీవో బక్కయ్యపై చర్యలు తీసుకోవాలని కాగజ్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెమ్మకారి తోగయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గందె వెంకటేశ్ అన్నారు. ప్రెస్‌క్లబ్‌లో శనివారం వారు మాట్లాడారు. ఐదు రోజుల క్రితం ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభానికి మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్ధాల దేవయ్యను ఆహ్వానించకుండా ఎమ్మెల్యే, ఎంపీ, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమారును పిలిచి ప్రారంభించారని పేర్కొన్నారు. ఈ విషయంపై శుక్రవారం కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సింగిల్‌విండో సీవో బక్కయ్యతో పాటు, చైర్మన్, వైస్ చైర్మన్‌పై చర్యలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాజీ సర్పంచ్ ఆయిల్ల శంకర్, నాయకులు పాల్గొన్నారు.

## యువకుడి మిస్సింగ్ కేసు

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 19 : జిల్లా కేంద్రంలోని అశోక్‌రోడ్డుకు చెందిన ఠాకుర్ కిరణ్ సింగ్ (27) మిస్సింగ్ అయినట్లు మంచిర్యాల ఎస్ఐ ముత్తె ప్రవీణ్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. 17న సాయంత్రం పని నిమిత్తం నవజీవన్ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కి చెన్నైకి వెళ్లాడు. ఆ తరువాత ఆచూకీ లభించలేదు. ఫోన్ స్విచ్ఛాఫ్ వచ్చింది. తండ్రి ఠాకుర్ బాలాజీ సింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## బైకుల దొంగల అరెస్ట్

శ్రీరాంపూర్, అక్టోబర్ 19 : శ్రీరాంపూర్, జైపూర్ ప్రాంతాల్లో తిరుగుతూ బైకుల దొంగతనాలకు పాల్పడ్డ నలుగురిని శనివారం శ్రీరాంపూర్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ వెంకటేశ్వర్ వివరాలు వెల్లడించారు. భాదితుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన పోలీసులు శ్రీరాంపూర్ జీఎం కార్యాలయ సమీపంలో పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా, గోదావరిఖని చెందిన అజ్మీరా అక్షయ్ కుమార్, దొంతుల ప్రశాంత్, దేవ సహాయం, చిట్యాల పృథ్వీని అదుపులోకి తీసుకొని విచారణ చేసినట్లు తెలిపారు. బైకులు దొంగిలించినట్లు ఒప్పుకున్నారన్నారు. జల్సాలకు అలవాటుపడి నె